# వచ్చింది పోయింది అయిపోయింది!

ఎమ్. హారా



"నాకేం పాలుపోవడం లేదన్నయ్యా... గత మూడు రోజులుగా రాత్రి పూట కలవరిస్తున్నారు. 'వచ్చింది...పోయింది... అయిపోయింది. అని కలవరిస్తున్నారు. పగలంతా బాగానే 'ఉంటారు, రాత్రివేళ—" అంటూ వచ్చే దు:ఖాన్ని ఆపుకుంది సుజాత.

మంచం మీద పడుకున్న సుందరం క్రీగంటితో భార్యను చూస్తూ సీరియస్‌గా సిగరెట్ తాగుతున్నాడు. బావగార్ని, చెల్లెల్ని మార్చి మార్చి గుచ్చి గుచ్చి ఏమీ అర్థం కానట్లు చూస్తున్నాడు శ్రీహరి.

"నిద్రలేపితే ఉలిక్కి పడిలేస్తారు. అప్పుడు ఆయన పడుతూ, రొప్పుతూ ఉన్నారు. 'పీడకల వచ్చిందా' అంటే 'లేదంటారు.' కలవరించారంటే అబద్ధమంటారు. ఎందుకు ఆయాస పడుతున్నారంటే 'నువ్వు పెట్టిన తిండి అరక్క" అంటూ నా మాటల్ని కొట్టి పారేస్తున్నారు. ఈ మూడ రోజుల్లో బాగా నలిగిపోయారు. చిక్కి పోయారు. నాకేదో భయంగా ఉందన్నయ్యా" అంటూ బావురుమంది.

"ఏమిటి బావా! మా చెల్లెల్ని హడలు గొడ్తున్నావు. టెలిగ్రాం చూడగానే నేను చాలా భయపడ్డాను —" శ్రీహరి మాటలకి అడ్డు వస్తూ—

"మీరంత ఖంగారు పడి రావలసిన పనిలేదు. నేను శుభ్రంగా గుండ్రాయిలా వున్నాను. మీ చెల్లెలికేం హాయిగా ఉంది. నాకేదో గాలీ ధూళీపట్టిందని, నాకేదో రోగముందని శివాలయపు విభూతి, ఆంజనేయస్వామి బొట్టు నా మొహాన్న కొట్టి తానేమో యించక్కా ఉపవాసాలంటూ చపాతి కుర్మా, చక్రకేళీలు తింటూ బాదంపాలు తాగుతున్నది" అన్నాడు గుక్క తిప్పుకోకుండా సుందరం.

"ఆపండి బావా! మీ సరసాలు... అదొక పక్క హడలిపోయి నాకు టెలిగ్రాం ఇచ్చింది. అది కాదే సుజా! బూడిదకీ, వార్నీషు రంగుకీ జబ్బులు నయమవుతాయా? డాక్టర్‌కి చూపించాలిగాని" అంటూ మాటల్ని సాగతీశాడు శ్రీహరి.

"నేనా.. ముగ్గురు పిల్లలతో వేగలేక చస్తున్నాను."

"నేను వచ్చానుగా... డాక్టర్ దగ్గరికి తీసుకు వెళ్తాను."

"ఎవరిని ... నన్నా..." అంటూ లేచి కూర్చున్నాడు సుందరం,

"నిన్ను కాదు. మా చెల్లెల్ని"— అన్నాడు కసిగా శ్రీహరి.

"నాకేం రోగం లేదు బావా... డాక్టర్ దగ్గరికి వెళ్ళడం అనవసరం."

"ఆ విషయం చెప్పవలసినది డాక్టర్."

"పాతిక రూపాయలు వదలినదే మీ జబ్బు నయంకాదు."

"సరే అలాగే అనుకో బావా!"

* * *

"గుండె చాలా బలహీనంగా ఉంది. ఈ బలహీనత వల్ల అచేతనం. దానివల్ల కలలు. స్వప్న సంభాషణలు... కలవరింతలు... అంటే మీ బావగారి జబ్బు గుండెకి సంబంధించినది. మీరు సరైన టైంకి తీసుకువచ్చారు. అశ్రద్ధ చేస్తే చాలా బాధపడవలసి వచ్చేది. మీకు సీతారామరాజా తెలుసా?" అన్నాడు డాక్టర్ అరచేతిలో తన గుండెని నిమురుకుంటూ.

"తెలుసండి... మొన్ననే సినిమా చూశాను" అంటూ వినయంగా విజ్ఞతని చూపించాడు శ్రీహరి. రూం దద్దరిల్లేట్లు నవ్వాడు సుందరం.

నర్సు పరుగెత్తుకుంటూ డాక్టర్ గదిలోకి వచ్చింది. ఆమె పట్టుకున్న సిరంజికి పేషెంటు అతుక్కుని ఉన్నాడు. అతని తాలూకు బంధువులు స్నేహితులు అతని వెంట వచ్చారు. కాని డాక్టర్ కళ్ళు మూసుకుని గుండెని నిమురుకుంటూ అన్నాడు—"మనిషిని బ్రతికించేది, చంపేది గుండె. అంటే హార్ట్. దాన్ని మనం నిర్లక్ష్యం చేయకూడదు. ఆ పని చేశాడు రాజు. అంటే సీతారామరాజు. హార్ట్ స్పెషలిస్ట్ అంటే అఫ్ కోర్స్ నేనే అనుకోండి... నా మాటల్ని ఖాతరు చేయకుండా వచ్చిన రోగులందరికీ నేను గుండె జబ్బులు అంట గడ్తాననీ, బాగా డబ్బులు గుంజుతాననీ, అవీ ఇవీ ఇంకా ఎన్నో మాటలని ఇంకో కంట్రీ డాకర్ దగ్గరికి వెళ్ళాడు. టపీమని చచ్చాడు."

"అందుకే మీ దగ్గరికి వచ్చాం సార్" అన్నాడు శ్రీహరి.

"నే మందులిస్తాను. ఇంజక్షన్స్ చేస్తాను. ఆరునెలల వైద్యం చేయించుకోవాలి."

"మందులు మేం తెచ్చుకుంటాం సార్.. మా బావమరిదికి మెడికల్ షాపు ఉంది—" అన్నాడు సుందరం.

"బజారు మందులు కల్తీలు.. అందుకే నేను ఇస్తానంటున్నాను."

"సరే డాక్టర్... మీరే ఇవ్వండి. వైద్యానికి ఎంత అవుతుందో సెలవిస్తే —" అంటూ గొంతు సవరించుకున్నాడు శ్రీహరి.

"ఆం... ఎంత—నెలకి ఆరువందలు నా ఫీజు ఆరునెలలకి కలిపి ..." డాక్టర్ మాట పూర్తి కాలేదు. "ఆం" అంటూ కుప్పలా టేబిల్‌మీద ఒరిగిపోయాడు సుందరం.

"వాట్... వాట్ హాపెండ్ టు హిం? అతనికేం జరిగింది? అసలేం జరిగింది —" అంటూ పాంట్ పైకి లాక్కుంటూ నించున్నాడు డాక్టర్.

"డాక్టర్! మీరు కంగారు పడకండి... బి.పి. పెరుగుతుంది" అంది నర్స్.

శ్రీహరి అయోమయ స్థితిలో లేచి నించున్నాడు.

డాక్టర్ తన నాడిచూసుకుంటూ "ఎస్... హార్ట్ బీటింగ్ పెరిగింది... నేను చెప్పలేదూ... గుండె చాలా బలహీనంగా ఉంది. ఇప్పుడు మళ్ళీ... వచ్చింది....పోయింది... అయిపోయింది ... అని కలవరించినా మనం ఆశ్చర్యపడవలసిన పనిలేదు. సిస్టర్! గెట్ ది సిరంజి రెడీ—" అన్నాడు.

"నాకేం రోగం లేదు డాక్టర్... నా గుండె బాగానే ఉంది... మీ ఫీజు వినగానే నా గుండె ఆగినంత పనయింది అంతే ఇంకేం లేదు." అంటూ ఎక్కు పెట్టి వదిలిన బాణంలా ఆ గదిలోంచి బయటికి దూసుకుపోయాడు సుందరం.

"ఎందుకండీ... అలా భయపడి పరిగెడుతారు. ఈ ఇంజెక్షన్ మీకు కాదు... డాక్టర్ గారికి—" అంటూ గదిలోకి వచ్చింది నర్స్.

* * *

"బావని అనవసరంగా ఆ గుండె డాక్టర్ దగ్గరికి తీసుకు వెళ్ళాను. బావని సైకియాట్రిస్ట్ దగ్గరికి తీసుకు వెళ్తే మంచిది" అంటూ శ్రీహరి ఏదో చెబుతున్నాడు. సుందరం తన కేమీ పట్టనట్లు కాంప్‌కాట్ మీద పడుకుని సిగరెట్ తాగుతున్నాడు.

"అవును... బాబూ... నీకేం రోగం లేదు. నిక్షేపంగా ఉన్నావు. కాని వచ్చిన పేచీ కేతువు వల్ల వచ్చింది." అంటూ ఒకాయన గదిలోకి ప్రవేశించాడు. ఎవరీకేతిగాడు అన్నట్లు చూశాడు సుందరం.

"నమస్కారం బాబు గారూ! కూర్చోండి"

## కాళరాత్రి

నీలతమాల శాఖికాచ్ఛాయల
నిలిచియున్నది గాధ
నీ దయను గోరి కృష్ణా
ఆ నాటి పున్నమి వెన్నెల
యమునా తటీ తిన్నెల
నిలిచి చేసిన బాసలు
నీటిపైని వ్రాతలేనా
యెద ఘోషలో కలిసె
యమునా తరంగ ఘోష
అలలతరగలో కలిసి
వరదలై పారె కన్నీరు
గగనాన నీ వున్నావు
పుడమి మీద నే నున్నాను
వలపు నిచ్చెన వేసుకొంటిని
పడగొట్టె దయమాలి
కాళరాత్రి

— సూర్యకుమారి అడివి

## శింజిని

గాలికెగిరిన దూది పింజలు
ధూళి రేగిన మసక సంజలు
పరుగు పెట్టే పొగలు.. మేఘాలు
మధ్య మెరుపుల ధగద్ధగలు!
తెంపరులై
తుంపరలు
వినిపిస్తాయి
మేఘ రంజని—
తెరచాటు నుంచి పైకి
ఉరికే ఒక సూర్య కిరణం
విరియిస్తుంది వింత రంగుల
హరి విల్లుని కాశపు తెరపై—
పరుగెడుతూన్న
ఉరుముల చప్పుడులో
వినిపిస్తుంది
చిలుకు రౌతు శింజిని

— వఝల కాళిదాసు

ఉచితము ఉచితము ఉచితము

తెల్లమచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే తెల్ల మచ్చల రంగు శీఘ్రంగా మార నారంభిస్తుంది. ఒక సారి యత్నించి చూడండి. ఒక ప్యాకెట్ ఉచితము. ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయండి.

MRITUNJAYA
AUSHDHALAYA (AW)
P.O. Katri Sarai (Gaya)

అభిమాన పాఠకులకు...
తమ ఆరాధ్య రచయిత్రి
శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి
అపూర్వ నవల
రాధాకృష్ణ
రూ.13-00.
క్వాలిటీ పబ్లిషర్స్
రామమందిరం వీధి
విజయవాడ-520002.




అంటూ కుర్చీ చూపించి — "నేను చెప్పలేదండీ... సుదీర్ఘ జ్యోతిషాలయం సిద్ధాంతిగారని—" అంటూ కళ్ళతో హెచ్చరించి మాటలు నాన్చింది సుజాత.

"ఓ... వారా... నమస్కారం—" ఏదో అర్థమయిన వాడిలా అన్నాడు సుందరం.

"చిరంజీవ... చిరంజీవ... అమ్మాయి నీ విషయం చెప్పింది. నీకేం రోగం లేదు. లేదు బాబూ! కలలకి కారణం కేతవు. నీ జన్మ రాశిలో ఇప్పుడు 5, 4 స్థానాలలో గురువు. ఒకటిలో రాహువు, శని ఎనిమిదిలో ఉండటం వల్ల ముఖ్యంగా కేతువు ఏడుకావడం వల్ల నీకు బుద్ధి చాంచల్యమున్నూ, శరీర ఆరోగ్యత లేకపోవడం... శోక రోగ దు:ఖములు కలుగుటయును మనోక్లేశమున్నూ ప్రాణాపాయకరమగు చిక్కులు కలుగునను భయంతో కలవరింతలునూ, మృత్యు భయమున్నూ—"

"అయ్యా సిద్ధాంతిగారూ! మంచి తీర్థం పుచ్చుకోండి" అంటూ అసహనంగా మంచినీళ్ళ గ్లాసు అదించాడు శ్రీహరి.

"ఆపకండి... నన్ను పలకనీయండి. ఆ(ఎక్కడున్నాను?"

"శ్రీ సుందరరావు గారి వసతి గృహంలో ఉన్నారు."

"అందుకని మీరు గ్రహజపం చేయించుకోవాలి. యంత్రం కట్టించుకోవాలి" అంటూ గడగడా మంచినీళ్ళు త్రాగాడు.

"చిత్తం. గ్రహజపం మీరుచేస్తారా?" అన్నాడు అతివినయంగా సుందరం.

"జపం నేను చేయను. నా అసిస్టెంట్స్ చేస్తారు. తొమ్మిది పక్షాలు చేయాలి, రోజుకు పాతిక రూపాయ లిచ్చుకోవాలి. పూజకి రెండు కొబ్బరి కాయలు అరడజను అరటిపళ్ళు రెండు పుంజీల తమలపాకులు, ఏ బులం ఖర్జూరపుకాయలు, ఆరు అగర ఒత్తులు. సవాశేరు కుంకుమా. చటాకు కర్పూరం. వంద గ్రాముల పసుపు—"

ఆయన మాటల్ని తుంచి వేస్తూ—"మూడు గ్లాసుల మడినీళ్ళు" అన్నాడు వెటకారంగా సుందరం అతని వంక చుర చుర చూస్తూ.

"ఇక యంత్రమంటారా ... ఏలిన నాటి శని అష్టమశని దోష నివారణ యంత్రం అర్ధ శతమవుతుంది. సర్వారిష్ట మహాలక్ష్మి సరస్వతీ శాక్తేయ యంత్రం నూట పదహార్లు, దుష్ట స్వప్న కలవరింత నిరారణ యంత్రం మూడు వందల తులాలవుతుంది. ఇక యంత్రాన్ని బంగారు తావీజు—"

"అయ్యా సిద్ధాంతిగారూ! ఇక ఆపండి... పంచలోహాల ఖరీదులు మాకు తెలుసు. అన్ని విషయాలు మాకు చెప్పారు. మేం ఆలోచించుకుని కబురు పెడతాం. ఇక మీరు —" అంటూ అసహనంగా ఆగాడు శ్రీహరి. సిద్ధాంతి చిటపటలాడుతూ నిష్క్రమించాడు. సుజాత కింకర్తవ్యమూఢనిలా నించుంది.

"అక్కయ్యా" అని దొడ్లోంచి పిలుపు వినబడగానే వంటింట్లోకి వెళ్ళింది. పక్కింటి పార్వతమ్మ వస్తూనేఅంది—"అక్కయ్యా! నువ్వేమీ అనుకోనంటే నీ కో విషయం చెబుతాను."

"చెప్పవే... నా దగ్గరెందుకు దాపరికం?"

"బావగారి కలలకి, కలవరింతలకి కారణం నా...
తెలుసు!"

"చెప్పవే తల్లీ ఎందుకీ సస్పెన్స్."

"నన్ను నువ్వు తల్లీ అంటే నేను చెప్పను."

"నన్ను నువ్వు అక్కయ్య అనగా లేనిది నే...
నిన్ను తల్లీ అంటే తప్పు వచ్చిందా? అయినా ...
తగువు మనకి ఎప్పుడూ ఉండేదిగా. అసలు సంగ...
చెప్పు—"

"ఏం లేదు. మీరు వెంటనే ఇల్లు మారాలి—..."

"మేం ఖాళీ చేస్తే మీ రెండో బావగారి...
ఈ ఇంట్లో దింపుదామని చూస్తున్నావా?"

"నో...నో... మీరు వెంటనే ఈ ఇల్లు ఖా...
చేయడం మీకు క్షేమం."

## నేను ... నువ్వు

ఇన్నాళ్ళూ—
నిర్లిప్తంగా, అనాసక్తంగా
బ్రతికేశాను
ఇప్పుడు నీ కోసం
సంపూర్ణంగా బ్రతికాలనే ఆరాటం
నీ కన్నీళ్ళు నా కళ్ళల్లో దాచుకో
సరిపోవనిపిస్తే
నా నవ్వులు కూడా
పారిజాత సుమాలుగా మార్చుకొని
నీ పెదవుల జడపాయలపై
నిలుపుకో
నీకోసం కాకపోయినా
కనీసం నా కోసమైనా జీవించు
నీ గుండెలో చోటుంది అని తెలిశాక
నా నివాసం మార్చుకున్నాను.

—'మాధవీ సనారా'

"ఈ ఇల్లేం చేసిందే పాపం."

"ఇల్లు కాదు. ఇంటి ఇల్లాలు. అదే మని...
యజమానురాలు—కల్యాణకుమారి గారు. గు...
గుర్రం... అదేంటి అంత ఆకలిగా బావ...
చూస్తుంది. మొగవాళ్ళని ఎప్పుడూ చూడన...
ఆబతో చూస్తుంది. ఆరుగురి పిల్లల తల్లి.
రేషన్ చేయించుకోకుండా ఉంటే ఆరు డ...
పిల్లల్ని కనేది. అవ్వ చెప్పుకుంటే సిగ్గుచే...
మన బావగారు కూడా తక్కువ తినలేదు."

"ఆపవే నీగోల —" అంది కోప...
సుజాత.

"బావగారి మనసులో 'అది' ఉంది.
వ్యామోహంలో పిచ్చివార్లై కలలు గంటున్నా...
కలవరిస్తున్నారు. వచ్చింది... పోయింది... ...

పోయింది... అందుకే ఫ్రాయిడ్ అంటాడు—"

"మధ్యలో ఈ ఫ్రాయిడ్ ఎవరే... మీ బాబయ్య కొడుకా?

"కాదు. గొప్ప తత్వ వేత్త, ఏ చర్యా అనాలోచితం కాదు. వ్యక్తి మానసిక నిశ్చయం మీద బహిర్గతమవుతాయి. స్వప్నాలు కలవరింతలు కల్పితాలు కావు. అవి అచేతన వాంఛల పరిపూర్తికి ఉద్దేశించబడినవి."

"అబ్బా ఆపవే డబ్బింగ్ భాష — తలనొప్పిగా ఉంది."

అంతలో సుందరం ముందు గదిలోంచి కేక వేశాడు..

"సుజా... ఎవరితో మాట్లాడుతున్నావు... కళ్యాణిగారు వచ్చారా? 'ప్రేమవల' పదో భాగం లైబ్రరీ నించి తెచ్చారా? లేదా?"

పళ్ళు పటపట కొరికింది సుజాత. కళ్ళు ఎగరేసి వెళ్ళింది పార్వతమ్మ. భర్తతో దెబ్బలాడాలని ముందు గదిలోకి వెళ్ళింది సుజాత.

అప్పటికే ఎన్నికల్లో నించుంటున్న రంగనాథం లెక్చర్ దంచుతున్నాడు. వోటరు సుందరం వోపిగ్గా వింటున్నాడు.

"మీరంటున్న మాటల్లో ఎంతో నిగూడార్థముంది. మీ కలవరింతల్లో కనబడని సత్యముంది. తెల్లాడి పుణ్యమాని మనకి స్వాతంత్ర్యం వచ్చింది. వచ్చిన వ్యక్తిగత ఆస్తి కొద్దిమంది సామ్యవాద స్వార్థపరుల చేతుల్లో పడి రద్దయి పోతున్నది. మనిషిలో సృజనాత్మక శక్తి నశించి పోయింది. వర్ణ వర్గ భేదం పోయింది... వచ్చింది... పోయింది అయిపోయింది —"

రంగనాథం డొక్కలో ఆయన ప్రక్కనున్న ఏజంటు పొడిచి "మీరు చెప్పిన ఉపన్యాసం రాత్రి వేళది..." అన్నాడు నెమ్మదిగా.

అంతే వెంటనే రంగనాథంగారు అందుకున్నారు—

"నేను ఇందాక చెప్పినట్లు మీకు చాలామంది చెప్పి ఉంటారు. కాని అది యాథార్థం కాదు. మనకి గాంధి పుణ్యమాని స్వాతంత్ర్యం వచ్చింది. వచ్చిన స్వరాజ్యం కొద్దిమంది అభివృద్ధి నిరోధకుల చేతుల్లో పడి రద్దయి పోతున్నది. సమాజపు ఆస్తి వ్యక్తిపరమవుతున్నది. అలా కాకూడదు. అందుకే నేను వచ్చాను. మీ వోటు కోసం... మన భవిష్యత్ కోసం..."

ఆయన్ని వదిలించుకోవడానికి అరగంట పట్టింది సుందరానికి. ఆయన వెళ్ళీ వెళ్ళగానే ఒక కుర్రాడు వచ్చాడు.

"నమస్కారం సార్... మీ గురించి ఇప్పుడే తెలుసుకున్నాను. మొన్న మీరు మా మీటింగ్‌కి వచ్చారు. అప్పుడే మార్పు కనబడుతున్నది. గణబద్ధ ఛందస్సుల ఫ్యూడలిజం నుండి వ్యావహారిక భాష అంటే శ్రామిక లోకానికి చేరువైన భాషపై మీకు గల మక్కువ ఇప్పుడు వ్యక్తమవుతున్నది. వచ్చెన్, పోయెన్, అయిపోయెన్ అని అనకుండా వచ్చింది... పోయింది.. అయిపోయింది. అని ఆకటి చీకటి చిచ్చుల హాహాకారాల ఆర్తనాదుల భాషని ఎంత అందంగా సొంతం చేసుకున్నారు. మార్క్సిజం సంపూర్ణంగా



మద్రాసులోని సాహితి సాంస్కృతిక సంస్థ కళాసాగర్ ఆధ్వర్యంలో బసవరాజు డ్రమెటిక్ ఆర్ట్సువారు "శ్రీ కాళహస్తి మహాత్మ్యం" ప్రదర్శించారు. దీనిలో పాత్రను ధరించడంతోపాటు దర్శకత్వం నెరపినది ప్రముఖ హాస్యనటుడు శ్రీ పద్మనాభం



శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్. శ్రీమతి దొంటుకూరి లక్ష్మీకాంతమ్మ గారకు ఆంధ్రా యూనివర్సిటీ గౌరవ డాక్టరేటు ఇచ్చిన సందర్భంలో విశాఖపట్టణం రోటరీ క్లబ్ వారు సన్మానం చేసినప్పటి చిత్రం

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

BHARAT AYURVEDASHRAM
P.O. Katri Sarai (Gaya)




మీకు బేబీ/బాబుకావాలా!



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు కలవు. స్త్రీ ష రు వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన వద్ద. రామాలయం వీధి,
తెనాలి - 2.

గతి తార్కిక బౌతికవాదంపై ఆధారపడి ఉంది."

"బాబూ! ఇంతకీ నువ్వు చెప్పేది ఏమిటి"?

"మానవ మేథో వికాసమైన భాషను అవకాశ వాదవర్గ కుహనా సంకర వాద —"

ఆ కుర్రాడి ప్రజా భాషని వినలేక సుజాత వంటింట్లోకి వచ్చింది. అప్పటికే ఎదురింటి బామ్మగారు ఇంటి యజమానురాలు కల్యాణితో మాట్లాడుతున్నారు.

"అమ్మడూ! నువ్వు కంగారు పడకే... నాకు అసలు కారణం తెలుసు. అబ్బిగాడు కారణజన్ముడు. ఇంత లేత వయస్సులోనే ఆధ్యాత్మికతత్వాన్ని అరటిపండు వలిచిపెట్టినట్లు చెప్పాడు. ఎన్నో జన్మల పుణ్యఫలంగా మనకీ మానవ జన్మ వచ్చింది. ఇహ లోక తుచ్ఛ వ్యామోహంతో మనస్సు ప్రాపంచిక విషయాలకి సంబంధించిన సంకల్ప వికల్పాది వృత్తులతో వ్యర్థమై పోతున్నదే పోయిందనే భయం. బాధ, వ్యథ— అందుకే శ్రీ శంకరాచార్యులు —"

బామ్మగారి ధోరణికి అడ్డుపడుతూ కళ్యాణి అంది.

"బామ్మగారూ! మీరు తరవాత తీరిగ్గా అక్కయ్యకి హితబోధ చేద్దురు గాని... ముందు నన్ను మాట్లాడనీయండి... అక్కయ్యా... నువ్వు వెంటనే ఈ ఇల్లు ఖాళీ చేయాలి—"

"నేనా?" అంటూ బిత్తరపోయింది.

"అవును— అది నీకు క్షేమం."

"పిల్లల్ని కూడా తీసుకు వెళ్ళనా?" సుజాతకి ఏడ్పు వస్తున్నది.

"మీ పిల్లల్ని, పిల్లి పిల్లల్ని కుంకుడి కాయలు కొట్టే ఆగుండ్రాయిని, మీ ఆయన్ని —అందర్నీ తీసుకువెళ్ళు —"

"ఏమిటి వదినా! ఈ జోకులు... ఒక ప్రక్కన మేం హడలి చస్తుంటే —"

"వదినా?— ఈరోజు కొత్తగా పిలుస్తున్నావే... మా ఆయన చెప్పనే చెప్పారు. మన ఇల్లు వాస్తు శాస్త్ర ప్రకారం కట్టలేదు. ద్వారాలు కిటికీలు గూళ్ళు సమ సంఖ్యలో లేవు. ఇంటికి పశ్చిమాన్న పల్లం. దక్షిణ వైపు ఖాళీ స్థలం ఎక్కువ. అందువల్లే ఈ అనారోగ్యాలు, కలవరింతలు... వాళ్ళు ఇల్లు ఖాళీ చేస్తే ఇంటిని వాస్తు శాస్త్ర ప్రకారం రీ మోడల్ చేయిద్దాం అన్నారు."

సుజాత ఆలోచిస్తున్నది. "నే నిక వస్తాను" అంటూ కల్యాణి వెళ్ళింది.

"భగవత్పాద శ్రీ శంకరాచార్యులు —"బామ్మగారి మాటలు వినబడకుండా ముందు గదిలోని సుందరం కేకలు వేశాడు.

"సుజా... తలనొప్పిగా ఉంది. అల్లపు కషాయం ఇవ్వు —" బామ్మగారు వెళ్ళిపోయారు.

"అక్కయ్యా.. అక్కయ్యా...నీ కో శుభవార్త" అని పక్కింటి పార్వతమ్మ వచ్చేసరికి సుందరానికి అల్లపు కషాయం ఇస్తున్న సుజాత ఏమిటన్నట్లు చూసింది. పార్వతమ్మ తన చేతిలోని పేపరు సుజాత కిస్తూ— "ఈ ప్రకటన చదవండి" అంది.

దంపతులిద్దరూ ఆ ప్రకటన చద సాగారు —

శుభవార్త... శుభవార్త... మీ శారీరక మ సిక గాలి ధూళి రోగాలకి నిరుత్సాహ పడకం సువైద్యా ప్రవీణ సుదీర్ఘ వ్యాధుల నిర్మూ ఆచార్య డాక్టర్ 'అక్ష' గారు మీ పట్టణా రేపు వస్తున్నారు. వారు హోటల్ విశ్రాంతి బస చేస్తారు. శరీరపు బలహీనత, నరముల హీనత, మానసిక వ్యాధులు. భయం, కోపం, గు దడ, జీవితం పట్ల విముఖత. చర్మవ్యాధులు,గు రోగములు, సెక్స్ శంకలు, కలలు, కలవరింత మేహం, ఉబ్బసం, మొదలైన రోగములు సుదీ వ్యాధులుగా పరిణమించినప్పుడు మాత్రమే చికిత్స చేయుదురు. స్వల్పకాల వ్యాధుల వారు ద చేసి వీరితో సంప్రదించ వద్దని మా మనవి —

"బావగార్ని డాక్టర్ అక్షగారి దగ్గరికి తీస వెళ్తే మంచిది. ఆయన ప్రపంచంలోని అ వైద్యశాస్త్రాలు చదివారు. అందుకే ఆయ పేరు అక్షర మాలలోని మొదటి అక్షరం చి అక్షరం కలిపి పెట్టుకున్నారు" అంది పా తమ్మ.

"హోటల్ విశ్రాంతిలో సెపరేట్ ఉ బాగుంటుంది. వెంటనే వెళ్దాం. మీ అన్నయ నిద్ర లేచే లోగా తిరిగి రావచ్చు" అన్నా సుందరం.

సుజాత కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ "వి ఇష్టం," అంది.

డాక్టర్ అక్షగారికి తన భర్త వ్యాధి లక్షణా క్లుప్తంగా వివరించింది సుజాత. ఆవిడ మాట ఓపిగ్గా విని అన్నాడు డాక్టర్—

"అమ్మా! మీరేమీ అనుకోనంటే చెప్తాన మీ వారిలో స్త్రీ వాంఛ ప్రస్ఫుటంగా కనబ తోంది. ఇదొక మన్మథావస్థ. అంటే కళ్ళు చూడటం, కలలు గనడం. మనస్సులో సంకల్పిం కోవడం. పలవరించడం, నిద్రలేక పోవడ చిక్కిపోవడం, విసుగ్గా ఉండటం, సిగ్గు విడవట చిత్తభ్రమ పొందటం—"

ఆడగాలి సోకితే అరమైలు పరుగెత్తే ఈయన మన్మథావస్థ ఏమిటి? అని మనస్సులో అనుకుం సుజాత.

"స్వరేంద్రియ రక్షణి — యవ్వన సంరక్షి —అనే కవలమందుని నేను కనిపెట్టాను. మందు వాడితే మీ వారు చాకులా తయారు అ తారు. దీని ఖరీదు కిలో నూట పదహారు రూ యలు..."

"అంత డబ్బు తేలేదు ... మళ్ళీ వచ్చి తీసుక టాం." అంటూ సుజాత కుర్చీలోంచి లేచిం

* * *

సుజాతా, సుందరం ఇంటికి వెళ్ళేసరికి శ్రీప ఎవరి మీదో అరుస్తున్నాడు. ఆ ఆగంతుకు తన చేతి సంచీ తీసుకుని రోడ్డు ము పట్టాడు.

"బావా! మీరెక్కడికి వెళ్ళారు? నాకు పి ఎక్కేట్టుగా ఉంది. ఇందాక మీ స్నేహితు వచ్చాడు. నీ పలవరింతలకి కారణం పేకాట

నీకు లైఫ్ కార్డు రాగానే వచ్చింది... వచ్చింది...అని పంబరపడే వాడివిట. నీకు కావలసిన ముక్క ఇంకోడు తీసుకుంటే పోయింది. పోయింది అనే వాడివిట. ఎవరైనా షో చూపిస్తే ఏడ్పు మొహంతో అయిపోయింది... అయిపోయింది అనే వాడివిట. .. ఇంకోడు వచ్చాడు—వాడు కొలీగ్‌ట. నీకు ప్రమోషన్ రావడం, పోవడం వచ్చింది, పోయింది, అయిపోయింది కథలా చెప్పాడు వాడి సోది విన లేక చచ్చాను. మీా కళ్ళముందు వెళ్ళినవాడు నీ కోసం తలనూనె తయారు చేశాడుట. అది రాసుకుంటే తల చల్లబడి కలలు రావుట. కలవరింతలు రావుట. ఒక బాటిల్ కొనమని ఒకటే గోల— అసలింతకీ మీారెక్కడికి వెళ్ళారు" అన్నాడు. శ్రీహరి.

"ఎక్కడికి వెళ్తేనేం అన్నయ్యా... మీా బావ గార్ని మరిడయ్య దగ్గరికి తీసుకువెళ్తే మంచిది. వారికి పట్టిన గాలీ ధూళీ వదలగొడ్తాడు."

"అక్కడికి ఎందుకే పిచ్చిమొద్దా... సైకియాట్రిస్టు దగ్గరికి తీసుకు వెళ్తే మంచిది."

'ఆ పిచ్చి డాక్టరు దగ్గరికి ఎందుకు అన్నయ్యా!"

"ఆ భూత వైద్యుడు దగ్గరికి ఎందుకు?"

"అరడజను నిమ్మకాయలు కోసి వేపమండ తో మంత్రిస్తే మీా బావగారి గాలీ ధూళీ ఎగిరి పోతాయి."

"రెండు షాకులు ఇప్పిస్తే బావ షార్పుగా తయారవుతాడు."

"వేపమండల వైద్యం మంచిది."

"కరెంట్ షాకు మంచిది."

"బావా... భార్యామణి! ఆగండి ... ఈ పది గంటల శిక్ష నాకు చాలు., ఒకసారి నా ఖర్మకాలి, 'వచ్చింది... పోయింది... అయిపోయింది.' అని కలవరించాను. ఆ తరవాత ఏదో తెలీని ఉద్రేకంతో ఉక్రోషంతోను సుజాని రెచ్చగొట్టా లని కలవరించినట్లు నటించాను"

"నటించావా? ఎందుకు?"

"ఎందుకంటే ఏమి చెప్పను? నా కడుపులో బాధ తెలుసు కోవాలంటే నాలుగు రోజుల క్రితం జరిగిన సంఘటనలు చెప్తాను. సావధానంగా వినండి. బస్‌స్టాప్‌లో నించుని సిటీ బస్ కోసం అరగంట సేపు వెయిట్ చేసిన తరవాత బస్ సైట్ కాగానే వచ్చింది... వచ్చింది... అనుకున్నాను . ఈరోజు ఆఫీస్‌కి కరక్టు టైంకి వెళ్ళవచ్చు అనుకున్నాను కాని అది స్టేజిలో ఆగకుండా అరఫర్లాంగ్ దూరంలో ఆగింది. దాని కోసం పరుగెత్తి అందుకునే లోగా అది పోయింది. పోయింది... పోయింది అను కున్నాను. అంతలో అది అనుకోకుండా వంద గజాల దూరంలో ఆగింది. బహుశా డ్రైవర్ బావమరిదో, కండక్టర్ కో—సన్ఇల్లానో దారికి అడ్డం వచ్చి ఉంటారనుకుంటూ పరుగెత్తి బస్‌ని అందు కున్నాను. బస్ చెడిపోయింది. దిగండి అన్నాడు కండక్టర్. అయిపోయింది... అయిపోయింది... నా పని అయిపోయింది... ఈ రోజు ఆఫీసుకి వెళ్ళలేను. పోని పంచదార తెద్దామని వెళ్ళాను. షాపు ముందు పెద్ద క్యూ. 'పంచదార వచ్చిందా?' అన్నాను. వచ్చింది అన్నారు అంతా ముక్తకంఠంతో.



హైదరాబాదు నగరంలోని విద్యాపీఠ్ ప్రైమరీ స్కూలులో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆ పాఠశాల పిల్లలు ఫాన్సీ డ్రెస్‌తో ప్రదర్శన ఇచ్చినప్పటి ఫోటో.

ఆనందంతో వచ్చింది... వచ్చింది అనుకుంటూ క్యూలో నించున్నాను ఇప్పటికి 'అరవై కిలోలు పోయింది." అన్నారు ఎవరో కాదు 'ఏభై అయిదే అన్నారు.. ఇంకోరు. ఏమిటి పోయింది అన్నాను అమాయకంగా. స్పెషల్ కోటా కింద పోతున్నది అన్నారు నా వంతు వచ్చేసరికి పంచదార అయి పోయింది. మళ్ళీకోటా పదిరోజులకు గాని రాదు... అయిపోయింది పోయింది విసుగుపుటి ఇంటి దగ్గరికి వెళ్ళాను. ఇంటిముందు కపంపు దగ్గర ఆరు భాగాల వాళ్ళు సామూహికంగా తపస్సు చేస్తున్నారు. వచ్చింది... వచ్చింది... అని అరిచింది మీా చెల్లెలు. నీళ్ళు రెండు మూడు భాగాల వాళ్ళుపటు కోగానే పంపుపోయింది. పోయింది. పోయింది..అను కుంటూ మీా చెల్లెలు పక్క సందులో శాస్త్రి గారింట్లో బావినీళ్ళు తెస్తూ" అయిపోయింది పోయింది. అయిపోయింది నాపని... కొంచెం బిందె ఎత్తుకోండి అంది... కంట్రోల్ క్లాత్ వచ్చింది... వచ్చించి అనుకోవడం... నేనే వెళ్ళేసరికి అయి పోయింది. అనుకోవడం... అలాగే పిల్లల నోట్సు పుస్తకాలు... కరువు రోజుల్లో కిరసనాయిలు... ఈ వచ్చింది....పోయింది.. అయిపోయింది... మాటలతో నాకు పిచ్చి ఎక్కింది. 'మొదటిరోజున నిజంగా నేను కలవరించి ఉండవచ్చు. ఆ తరవాత మాత్రం ఏదో తెలీని ఉక్రోషంతో అసమర్థతతో కలవరించాను. నాకు వేపమండల వైద్యం కరంట్ షాక్‌లు అవసరం లేదు—" ★